**28.02.2020**

**అమరావతి**

- **పాఠశాల విద్యాశాఖపై సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష**
- **సమీక్షకు హజరైన విద్యాశాఖ మంత్రి శ్రీ ఆదిమూలపు సురేష్, ఉన్నతాధికారులు**

**జగనన్న విద్యా కానుక**

**స్టూడెంట్ కిట్స్:**

- యూనిఫామ్ క్లాత్ (3 జతలు కుట్టించుకునేందుకు వీలుగా), నోట్‌బుక్స్, షూస్ అండ్ సాక్స్, బెల్ట్, బ్యాగ్‌కు అదనంగా టెక్ట్స్ బుక్స్ కూడా కలపాలని సీఎం ఆదేశం
- కొత్త పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్ పరిశీలించిన సీఎం
- కాంపిటీటివ్ టెండర్లు పిలిస్తే ధరలు తగ్గే అవకాశం ఉందన్న సీఎం
- ఈ ప్రొక్యూర్‌మెంట్, రివర్స్ టెండరింగ్‌కు వెళ్తామన్న అధికారులు
- క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వద్దు
- నాణ్యమైన కిట్స్ విద్యార్ధులకు అందాలి
- ఎక్కడా జాప్యం జరగకూడదు, అన్ని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలి

**మనబడి నాడు – నేడు**

- పాఠశాలల్లో నాడు నేడు పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను ప్రశ్నించిన సీఎం
- ప్రతీ చోటా పనులు ప్రారంభమయ్యాయా అని అధికారులను అడిగిన సీఎం
- ఎన్ని స్కూల్స్ లో పనులు ప్రారంభించారని వివరాలు అడిగిన సీఎం
- ఇంకా ఎన్ని పాఠశాలల్లో ఇంకా పనులు మొదలు కాలేదని అడిగిన సీఎం, జాప్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించాలి

- అవసరమైతే సీఎంవో అధికారుల సహకారం తీసుకుని పనులు జాప్యం జరగకుండా ముందుకెళ్లండని అధికారులకు సూచన
- విద్యార్ధులకు స్కూల్ బిల్డింగ్ చూడగానే స్కూల్‌స్‌కి వెళ్ళాలనే విధంగా లైవ్లీగా ఉండాలి
- కాంపౌండ్ వాల్ నుంచి స్కూల్ బిల్డింగ్ వరకూ వాడే మెటీరియల్ మరింత ఆకర్షణీయంగా ఉండాలి, విద్యార్ధులను ఆకట్టుకునేలా గోడలపై డ్రాయింగ్స్ ఉండాలి

## జగనన్న గోరుముద్ద

- గోరుముద్ద పథకం ప్రవేశపెట్టిన తర్వాత స్కూల్స్ లో మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపిన అధికారులు
- విద్యార్ధులకు చిక్కీ కూడా అందుతుందా అని అధికారులను అడిగిన సీఎం, ఇస్తున్నామని చెప్పిన అధికారులు
- మానిటరింగ్ ఎలా జరుగుతుందని అధికారులను ప్రశ్నించిన సీఎం
- గోరుముద్దపై మొబైల్ యాప్ సిద్ధమవుతుందని సీఎంకి వివరించిన అధికారులు, వెంటనే యాప్ సిద్ధం చేయాలని ఆదేశం
- యాప్‌లో మెనూ వివరాలు ఉండాలి, ఏ రోజు ఏ మెనూ ఇస్తున్నామో యాప్‌లో ఉండాలి
- ఎక్కడ ఎలాంటి ఫిర్యాదు వచ్చినా వెంటనే యాప్‌లో తెలియాలి, ఆ తర్వాత వెంటనే సంబంధిత ఉన్నతాధికారి సమస్య పరిష్కరించాలి, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి
- మానిటరింగ్ అనేది ఎప్పటికప్పుడు ఉండాలి
- ఏ స్కూల్‌లో మెనూ తేడా వచ్చినట్లు ఫిర్యాదు అందగానే వెంటనే పరిష్కరించాలి
- ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కాబట్టి ఈ విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం, అజాగ్రత్త వద్దు, అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి
- మార్పు అనేది విద్య నుంచే ప్రారంభం కావాలి
- స్కూల్‌స్‌లో శానిటేషన్ విషయంలో కూడా పక్కాగా ఉండాలి

- టీచర్స్ ట్రైనింగ్, కరిక్యులమ్ వివరాలు అధికారులను ఆరా తీసిన సీఎం
- టీచర్స్ ట్రైనింగ్, కరిక్యులమ్, వర్క్‌బుక్స్, టెక్ట్స్‌బుక్స్ విషయంలో అధికారుల పనితీరును అభినందించిన సీఎం
- మోరల్స్, ఎథిక్స్ అనే క్లాస్‌లు కూడా ఉండాలి, విద్యార్థులకు ఇవి చాలా ముఖ్యం
- డిజిటల్ క్లాస్ రూమ్‌ల వివరాలు అడిగిన సీఎం
- మానసిక వికలాంగుల కోసం పులివెందులలో వైఎస్ఆర్ ఫౌండేషన్ ప్రత్యేకంగా నడుపుతున్న విజేత స్కూల్ సక్సెస్ స్టోరీ అంశాన్ని ప్రస్తావించిన అధికారులు
- మానసిక వికలాంగుల కోసం పులివెందుల విజేత స్కూల్ తరహాలో నియోజకవర్గానికి ఒక స్కూల్ ఉండాలి
- నాడు నేడు పనుల్లో భాగంగా ఈ స్కూల్స్ కూడా ఏర్పాటుచేయండి
- నాడు నేడు విషయంలో అధికారులు మరింత చొరవ తీసుకుని పనిచేయాలని అదేశం, వచ్చే సమీక్షా సమావేశానికల్లా నాడు నేడు పనుల్లో పురోగతి కన్పించేలా అధికారుల చర్యలుండాలన్న సీఎం

........................